విజయాలను ఆకాంక్షిద్దాం... అభివృద్ధిని సాధిద్దాం

Special Feature in New Year - 2023

క్యాలెండర్ ఆవిష్కరణ

సూళ్ళూరుపేట: పట్టణంలోని నాగేశ్వరాలయానికి సంబంధించిన 2023 సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య క్యాంప్ కార్యాలయంలో ఆయన చేతులమీదుగా లాంఛనంగా ఆవిష్కరించారు. ఆలయ చైర్మన్ చెన్నారెడ్డి సుబ్రమణ్యంరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాలెండర్‌ను ఆవిష్కరించి భక్తులకు అందించారు. పాలకమండలి సభ్యులు చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, భువనేశ్వరి, సూర్యనారాయణ, తిరుపాలమ్మ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి జగనన్న విశేష కృషి



విద్యార్థులలకు ట్యాబ్‌లను అందజేస్తున్న సాయికృష్ణ యాచేంద్ర

వెంకటగిరి: రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషిచేస్తున్నారని ఎస్వీబీసీ చైర్మన్ డాక్టర్ వీబీ సాయికృష్ణ యాచేంద్ర తెలిపారు. స్థానిక ఆర్‌వీఎం ఉన్నత పాఠశాలలో 53 మంది 8వ తరగతి విద్యార్థులకు శనివారం ఆయన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. హెచ్‌ఎం శివకుమార్, ఉపాధ్యాయులు మధు, వల్లభదాస్, కృష్ణయ్య పాల్గొన్నారు.

ట్యాబ్‌ల పంపిణీ..



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న నేతలు

కోట: స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు శనివారం ట్యాబ్‌లను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. సర్పంచ్ వెంకటరమణమ్మ, ఉపసర్పంచ్ భాస్కర్, ఎంపీటీసీ సభ్యుడు మొబీన్, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చిట్టమూరు విద్యార్థి ప్రతిభ



ఫర్జానా

చిట్టమూరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న పఠాన్ ఫర్జానా జిల్లా స్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీల్లో విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ భరత్ మహీపతి శనివారం తెలిపారు. రాష్ట్ర స్థాయిలో వాలీబాల్ పోటీలకు ఎంపికైన ఫర్జానాను గ్రామ పెద్దలు. ఉపాధ్యాయులు అభినందించారు.

కండలేరులో 53.686 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో శనివారం 53.686 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. సోమశిల జలాశయం నుంచి కండలేరు జలాశయానికి 1,450 క్యూసెక్కులు, హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగ కాలువకు 2వేలు, పిన్నేరు వాగుకు10, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 60, లోలెవల్ స్లూయిజ్ కు 30, హైలెవల్ స్లూయిజ్‌కు 50, క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

గూడూరు డివిజన్ గుడ్ హాస్పిటల్స్

Special Feature in New Year - 2023

సఖల సౌభాగ్యాలు కలగాలి

వెంకటగిరి: నూతన సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజలు సర్వతోముఖాభివృద్ధి సాధించే దిశగా ఆ భగవంతుడు దీవెనలు అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ప్రతి కుటుంబంలో సఖల సౌభాగ్యాలు కలగాలని, వైకుంఠ ఏకాదశిని సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరుకుంటూ ఎమ్మెల్యే ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.







ఆనందోత్సాహాలతో జరుపుకోండి



మాట్లాడుతున్న డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి

గూడూరు: నూతన సంవత్సర వేడుకలను ఇళ్ల వద్దే ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద ఆయన సీఐలు, ఎస్ఐలతో కలిసి శనివారం వాహన తనిఖీలు, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు. సీఐలు దశరథరామారావు, హజరత్‌బాబు, వెంకటేశ్వరరావు, ఎస్ఐలు బ్రహ్మనాయుడు, గోపాల్ పాల్గొన్నారు.

పంబలేరు వంతెన సమీపంలో మృతదేహం

గూడూరు: పట్టణ సమీపంలోని పంబలేరు వంతెన సమీపంలో గడ్డి పొదల్లో 35 ఏళ్ల గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని శనివారం గుర్తించారు. విషయం తెలిసి రూరల్ పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. సంఘటన జరిగి వారం రోజులు అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహం కుళ్లిపోయి ఉండడంతో గుర్తించలేని విధంగా ఉందన్నారు. మృతుడు నల్ల రంగు నిక్కరు మాత్రమే వేసుకున్నాడని తెలిపారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

ఆటోను ఢీకొన్న కారు

పెళ్లకూరు: ఆటోను కారు ఢీకొన్న ఘటనలో ఓ ఉపాధ్యాయురాలికి గాయాలయ్యాయి. ఈ ఘటన చిల్లకూరు గ్రామం వద్ద శనివారం చోటుచేసుకుంది. రాజంపేటకు చెందిన కొందరు కారులో పెంచలకోనకు వెళుతుండగా చిల్లకూరు వద్ద నాయుడుపేట వెళుతున్న ఆటోను కారు ఢీకొంది. ఈఘటనలో ఆటో బోల్తాపడడంతో అందులో ప్రయాణిస్తున్న చిల్లకూరు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న సుప్రియకు గాయాలయ్యాయి. గాయపడ్డ ఆమెను నాయుడుపేటకు తరలించారు. అదే విధంగా తాళ్వాయిపాడు గ్రామం వద్ద శనివారం బైక్ ఢీకొనడంతో వైఎస్సార్ సీపీ నేత పెళ్లూరు అనీల్‌కుమార్‌రెడ్డికి గాయాలయ్యాయి.



2న కోనలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

రాపూరు: పెంచలకోనలో జనవరి 2వ తేదీ వైకుంఠఏకాదశి పురస్కరించుకుని ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాటు చేయనున్నట్లు దేవస్థాన అధికారులు తెలిపారు. వైకుంఠఏకాదశి సందర్భంగా స్వామివారి నిత్యకల్యాణ మండపంలో ఏడు ఉత్తర ద్వారాలు ఏర్పాటుచేసి అందులో బంగారు గరుడ వాహనాన్ని ఉంచి దానిపై పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి ఉత్సవ విగ్రహాన్ని కొలువుదీర్చి వివిధరకాల ఆభరణాలు పుష్పాలతో అలంకరించి భక్తులను అనుమతించనున్నట్లు చెప్పారు.

గంగమ్మ ఆలయంలో చోరీ

చిట్టమూరు: మండల పరిధిలోని బయ్యావారికండ్రిగ గ్రామ దేవత గంగమ్మ ఆలయంలో చోరీ జరిగినట్లు గ్రామస్తులు శనివారం తెలిపారు. గ్రామస్తుల వివరాల మేరకు.. శనివారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు ఆలయం తలుపులు పగులగొట్టి గుడిలోని వస్తువులు దోచుకెళ్లారన్నారు. ఉదయం ఆలయ పూజారి వచ్చి చూసేసరికి చోరీ జరిగినట్లు గుర్తించి గ్రామస్తులకు సమాచారం అందజేశాడన్నారు. ఆలయంలోని అమ్మవారి విలువైన పట్టు చీరలు, గంట, అమ్మవారి శూలం, అమ్మవారి పూజలకు ఉపయోగించే వస్తువులతో పాటు, నగదును కూడా చోరీ చేశారని తెలిపారు. అయితే చోరీపై చిట్టమూరు పోలీసులకు సమాచారం అందలేదు.


























ప్రజల మనిషి మన కళ్యాణన్నకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

Special Feature in New Year - 2023

దళితుల సంక్షేమానికే సబ్ ప్లాన్ నిధులు

తిరుపతి కల్చరల్: ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టకుండా దళితుల సంక్షేమానికే ఖర్చు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లప్ప డిమాండ్ చేశారు. యశోదానగర్‌లోని ఎంబీ భవన్‌లో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగాయన్నారు. చట్టాలను కూడా అమలుచేయడం లేదని ఆరోపించారు.



రాష్ట్ర స్థాయి పోటీలకు పేట విద్యార్థులు


మోక్ష, సాయిశ్రీ

నాయుడుపేట టౌన్: నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో శనివారం జరిగిన శాప్(స్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) లీగ్ సెలెక్షన్‌లలో అథ్లెటిక్స్ విభాగంలో నాయుడుపేట విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ వనజ తెలిపారు. స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ఎస్.మోక్ష, సాయిశ్రీ పాఠశాలలో 3వ తరగతి చదవుతున్న ఎం మహీధర్ అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని హెచ్ఎం ఏ జ్యోతిర్మయి, స్థానిక నాయుడుపేట స్పోర్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు మోమిడి లక్ష్మయ్య అభినందించారు.

మరో ప్రభంజనానికి సిద్ధమవుదాం

–ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

పెళ్లకూరు: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 175 స్థానాలను అత్యధిక మెజారిటీతో కైవసం చేసుకొనేలా మరో ప్రభంజనానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు సిద్ధం కావాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పిలుపునిచ్చారు. శనివారం తాళ్వాయిపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ ఫలాల లబ్ధిని వివరించి బుక్‌లెట్ అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీలతో పాటు రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఒక పక్క కరోనా, మరో పక్క చంద్రబాబు చేస్తున్న కుట్ర రాజకీయాలను అధిగమిస్తూ ప్రజా శేయస్సే లక్ష్యంగా సుపరిపాలన అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి మనస్ఫూర్తిగా దీవించాలని ప్రజలను కోరారు. రాబోవు ఎన్నికల్లో 175 స్థానాలను కైవసం చేసుకుని జగనన్నకు కానుకగా ఇద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ కల్పన, ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రిస్కిల్లా, పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్, నేతలు చైతన్య కృష్ణారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, మధునాయుడు, రాజారెడ్డి, లింగమ నాయుడు, అనీల్‌కుమార్‌రెడ్డి, వీర కుమార్, చక్రపాణి, రమణారెడ్డి, లక్ష్మీ నారాయణ, అశోక్, ఆనంద్, రాహుల్, లక్ష్మయ్య పాల్గొన్నారు.


బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

2 కిలోల గంజాయి స్వాధీనం

తిరుపతి క్రైమ్: తిరుపతి నగరంలోని రైల్వే కాలనీ సమీపంలో శనివారం 2.520 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్టు ఎస్‌ఈబీ సీఐ నాగరాజురెడ్డి తెలిపారు. నగరానికి చెందిన మోహన్ బాబు (25), రాజేష్ (27) గంజాయి విక్రయిస్తున్నట్టు సమాచారం అందిందన్నారు. వారిని రైల్వే కాలనీ సమీపంలో అదుపులోకి తీసుకుని పరిశీలించగా 2.520 కిలోల గంజాయి దొరికిందన్నారు.



































హుందాగా రండి...! ఆనందంగా తీసుకెళ్లండి...!

Special Feature in New Year - 2023

ముగిసిన సౌత్‌జోన్ క్రికెట్ పోటీలు



నిర్వాహకులతో సౌత్‌జోన్ క్రీడాకారులు

వెంకటగిరి: పట్టణంలోని తారకరామా క్రీడాప్రాంగణంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ నుంచి జరుగుతున్న సౌత్‌జోన్ అండర్-14 క్రికెట్ పోటీలు శనివారం ముగిశాయి. శనివారం జరిగిన మ్యాచ్‌ల వివరాలు.. గ్రౌండ్ ఏలో నెల్లూరు – కర్నూలు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో నెల్లూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 241 పరుగులు చేసి ఆలౌట్ అయింది. అనంతరం కర్నూలు జట్టు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించి ఆట ముగిసే సమయానికి 4 వికెట్లు నష్టానికి 13 పరుగులు చేసింది. దీంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. గ్రౌండ్ బీలో చిత్తూరు-కడప జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో చిత్తూరు జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 205 పరుగులు చేసి ఆలౌట్ అయింది. దీంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. కాగా ఈ మ్యాచ్‌లో కడప జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం చాటిందని నిర్వాహకులు తెలియజేశారు.

వైకుంఠ ఏకాదశి వేడుకలు రేపు

నాయుడుపేటటౌన్: తుమ్మూరు గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత కరిమాణిక్యస్వామి ఆలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు స్థానిక ఆలయ ఇన్‌స్పెక్టర్ సుధీర్ శనివారం తెలిపారు. వైకుంఠ ఏకాదశి రోజున స్వామి, అమ్మవార్లకు సుప్రభాత సేవతో వేడుకలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. వేదపారాయణం అనంతరం ఉదయం వైకుంఠ ద్వార దర్శనం జరుగుతుందన్నారు. అనంతరం స్వామివార్లకు గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

2023 పాఠకులకు, ప్రకటన కర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు 2023

క్లుప్తంగా

సుఖసంతోషాలతో ఉండాలి



ఎమ్మెల్యే కిలివేటి

నాయుడుపేటటౌన్: కొత్త సంవత్సరంలో ప్రజల కష్టాలన్నీ తొలగిపోయి సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసంక్షేమానికి ఎనలేని కృషిచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

పెంచలకోనలో ప్రత్యేక క్యూలు

రాపూరు: పెంచలకోన క్షేత్రంలో నూతన ఆంగ్ల సంవత్సరాదికి వచ్చే భక్తులకు ప్రత్యేక క్యూలు, లడ్డూ కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆలయ ఏసీ వెంకటసుబ్బయ్య తెలిపారు. ఆలయంలో నూతన సంవత్సరాదికి ప్రత్యేక ఏర్పాట్లు ఉండవని నిత్యం జరిగే పూజలు మాత్రమే ఉంటాయని పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ వైద్యం



రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న దివ్యప్రియ

కోట: అత్యాధునిక సదుపాయాలు, అన్ని రకాల వైద్యసేవలను ప్రగతి హాస్పిటల్‌లో గ్రామీణ ప్రాంత ప్రజలకు అందిస్తున్నట్లు శ్రీప్రగతి విద్యాసంస్థల చైర్మన్ భార్య డాక్టర్ దివ్యప్రియ అన్నారు. శ్రీ ప్రగతి హాస్పిటల్‌లో కార్పొరేట్ వైద్యాన్ని ప్రజలకు 24గంటల వైద్యసేవలు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ముఖ్యంగా గర్భిణులకు అల్ట్రాసౌండ్ స్కానింగ్, డిజిటల్ ఎక్స్‌రే, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్ సదుపాయాలు ప్రగతి ఆస్పత్రిలో ఉన్నాయన్నారు. హాస్పిటల్‌లో గర్భిణులకు రెండవ, మూడవ శుక్రవారం ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. మిగిలిన రోజుల్లో రూ.50 ఫీజుతో చూస్తామని చెప్పారు.

పూలబొకేలు వద్దు మొక్కలు అందిస్తాం



డీఎస్పీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటుతున్న తహసీల్దార్

నాయుడుపేటటౌన్: నూతన సంవత్సరం సందర్భంగా అధికారులు, నాయకులకు పూలబొకేలు కాకుండా పర్యావరణం పరిరక్షించుకునేలా మొక్కల పంపిణీ చేయాలని స్థానిక జనవిజ్ఞాన వేదిక నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని డీఎస్పీ, రెవెన్యూ కార్యాలయం ఆవరణలో శనివారం తహసీల్దార్ రాజేంద్ర, అధికారులతో మొక్కలు నాటించారు. జేవీవీ నేతలు తొప్పని కృష్ణయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌కు ఎంపిక అభినందనీయం

గూడూరు: రాష్ట్ర స్థాయి స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన ఎంపికలో, తమ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచడం ఎంతో అభినందనీయమని చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం స్థానిక స్కూల్‌లో వారి అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నెల్లూరులోని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపికల్లో తమ పాఠశాలలో 6, 7వ తరగతి చదువుతున్న పి. కరిమున్నీశా, ఎం చాహత్ ఎంపికయ్యారని తెలిపారు.

ఆర్టీసీ విలీనం ఘనత జగనన్నదే!

10 కొత్త బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



పచ్చజెండా ఊపి బస్సులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

సూళ్లూరుపేట : ఏపీఎస్‌ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగులకు ఉద్యోగభద్రత కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. సూళ్లూరుపేట డిపోకు పది ఆర్టీసీ అద్దె బస్సులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడంతో వాటిని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఎమ్మెల్యే కిలివేటి శనివారం పచ్చజెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఏపీఎస్‌ఆర్టీసీ ఆర్ఎం చెంగల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సులకు ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం బస్సులను ప్రారంభించి మొదటగా బస్సులో ఎమ్మెల్యే కిలివేటి ఎక్కి నడిపారు. అనంతరం పచ్చజెండా ఊపి బస్సులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఎమ్మెల్యే కిలివేటి మాట్లాడుతూ ప్రజాసంకల్పయాత్రలో ఇచ్చిన మాటకు జగనన్న కట్టుబడి ఆర్టీసీ ఉద్యోగులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా తీసుకున్నారని అన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, ఎంపీపీ అనిల్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చిన్ని సత్యనారాయణ, సీటీఎం భాస్కర్‌రెడ్డి, డీఎం మల్లికార్జున్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

దేశానికి ఆదర్శం వలంటీర్ వ్యవస్థ

తడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. వలంటీర్లు, కన్వీనర్లతో కిలివేటి తడలోని ఓ ప్రైవేటు హోటల్ సమావేశ మందిరంలో సమావేశం అయ్యారు. కిలివేటి మాట్లాడుతూ ప్రస్తుతం వలంటీర్ల ద్వారా జరుగుతున్న సేవలను చూసి దేశం మొత్తం మనల్ని ఆదర్శంగా తీసుకుంటోందని అన్నారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకులు సుధీర్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ రఘురెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ సురేష్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇందుమతి, వైస్ ఎంపీపీలు వెంకటేష్, రమేష్, నేతలు మునుస్వామిరెడ్డి, అహ్మద్ హుస్సేన్, టీ కోదండం, నాగరాజారెడ్డి, మునిరత్నంరెడ్డి, కే శేఖర్‌బాబు, ఆర్‌కే సుందర్‌రెడ్డి, శశికుమార్, శ్రీనివాసులు, మునుస్వామిరెడ్డి, అఫ్రిది, వరాలబాబు, సుధాకర్ పాల్గొన్నారు.

విద్యారంగంలో సరికొత్త విప్లవం



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వాకాడు: విద్యారంగంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సరికొత్త విప్లవం తీసుకొచ్చారని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, కమ్యూనిటీ డెవలప్‌మెంటు బోర్డు చైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. వాకాడు బాలయోగి గురుకుల పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు శనివారం ఆయన చేతులమీదుగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రగతికి విద్యే ప్రధాన ఆయుధమన్నారు. రాష్ట్రంలో పేద విద్యార్థులంతా ఉన్నత స్థాయికి చేరుకోవాలన్న లక్ష్యంతో సీఎం జగనన్న పనిచేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే ప్రతి విద్యార్థికి ఆన్‌లైన్ ద్వారా నాణ్యమైన విద్య అందాలన్న తపనతో ట్యాబ్‌లను అందజేశారని చెప్పారు. విద్యార్థులు ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రామ్‌కుమార్‌రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం రామ్‌కుమార్‌రెడ్డి విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముచ్చటించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆచార్య, జెడ్పీటీసీ సభ్యుడు రౌతు రామకృష్ణ, నేతలు రాజశేఖర్‌రెడ్డి, నాగూర్‌రెడ్డి, పి.శశికుమార్‌రెడ్డి, వాకాటి రవి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కళామిత్ర పురస్కారం ప్రదానం



ఫరీద్ దంపతులకు పురస్కారం అందజేస్తున్న నిర్వాహకులు

వెంకటగిరి: పట్టణంలోని పద్మశ్రీ ఘంటసాల కళాక్షేత్రం ఆధ్వర్యంలో జరిగిన శతాబ్ది గాయకుడు ఘంటసాల శతజయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేణిగుంటకు చెందిన కళాకారుడు ఫరీద్ దంపతులకు కళామిత్ర పురస్కారం అందజేశారు. కళాక్షేత్రం అధ్యక్షుడు బి.సుబ్బయ్య, రాయలసీమ రంగస్థలి తిరుపతి సంస్థ నిర్వాహకుడు కేఎస్.రాజా, జి.లలిత, సుంకరరవి, చిరంజీవులు, శంకర్, ప్రసాద్, పి.రవి పాల్గొన్నారు.

కనులపండువగా

కిరీట సంప్రోక్షణ



స్వామివారికి బంగారు కిరీటాన్ని, సంప్రోక్షణ చేసేందుకు తీసుకెళ్తున్న ఆలయ చైర్మన్ రామ్మోహన్‌రావు

గూడూరు: ప్రసన్న వేంకటేశునికి బంగారు కిరీట సంప్రోక్షణ కనులపండువగా జరిగింది. పట్టణంలోని రాజావీధి ప్రాంతంలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కంఠి రామ్మోహన్‌రావు, పాలక మండలి సభ్యులు కలిసి, దాతల సాయంతో రూ.53 లక్షలతో బంగారు కిరీటాన్ని తయారు చేయించారు. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీకంఠి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ కిరీటం ఏర్పాటుకు దాతలు ఎంతో సహకరించారన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా 1వ తేదీ నుంచి 2వ తేదీ వరకు భక్తుల దర్శనార్థం స్వామివారికి కిరీటాన్ని అలంకరిస్తారన్నారు. ఈ మేరకు భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని, వారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. అనంతరం ఆలయ ఆవరణలో భారీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి, కమిషనర్ సాయినాథ్, ప్రముఖ వైద్యులు జనార్దన్‌రెడ్డి, నానాజి పాల్గొన్నారు.

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్‌చక్రవర్తి



వాకాడు: దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు, సరికొత్త పథకాలతో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, ఈ కొత్త సంవత్సరంలో కూడా ప్రజలు మరింత సంతోషంగా ఉండాలని ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్‌చక్రవర్తి ఆకాంక్షించారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ గడిచిన మూడున్నరేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా అదనంగా ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేశారన్నారు. రాష్ట్రంలో గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పేదరికంతో బాధపడుతున్న ప్రజల ఆర్థిక ఇబ్బందులకు తొలగించి అభివృద్ధికి తోడ్పాటును అందించారన్నారు. ప్రజలంతా ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కల్యాణ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో జగనన్న ప్రభుత్వంలో ప్రజలు మరింత అభివృద్ధి చెందుతారని కల్యాణ్ చక్రవర్తి ఆకాంక్షించారు.

నూతన యాజమాన్య పద్ధతులు పాటించాలి



తెగుళ్ల నివారణపై సూచనలిస్తున్న అధికారులు

పెళ్లకూరు: వరి సాగులో నూతన యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్.ప్రసాద్‌రావు పేర్కొన్నారు. శనివారం నెలబల్లి గ్రామంలో ఆర్బీకేను ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ వరిసాగులో మెలకువలు, భూసార పరీక్షలు, విత్తనశుద్ధి, పురుగుల మందుల పిచికారీ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పొలాల్లోకి వెళ్లి తెగుళ్ల నివారించే పద్ధతులపై రైతులకు వివరించారు. ఏడీఏ ధనుంజయరెడ్డి, ఏఓ డాక్టర్ ప్రవీణ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి

దేవులని వెల్లంపల్లి స్తంభాలగిరి ఈశ్వరయ్యస్వామి, అముదూరు సమీపంలో ఉన్న కోలితోట చెంచమ్మతల్లి ఆలయాలకు సంబంధించి నూతన సంవత్సరం క్యాలెండర్లను వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి శనివారం నెల్లూరులోడాయన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రకాశంనాయుడు, ఈఓలు శ్రీనివాసుల రెడ్డి, శ్రీధర్‌నాయుడు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

- దక్కిలి

వైకుంఠ ఏకాదశికి ఆలయాల ముస్తాబు



శ్రీనివాసమంగాపురం ఆలయం

తిరుపతి కల్చరల్: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని టీటీడీ ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేశారు. అన్ని ఆలయాల్లో ప్రత్యేక క్యూలు, చలువ పందిళ్లు, రంగవల్లులు తీర్చిదిద్ది వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు.

శ్రీనివాసమంగాపురంలో...

శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేకువజామున 12.05 నుంచి 2 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల సేవ, కొలువు, పంచాగ శ్రవణం నిర్వహిస్తారు. వేకువజామున 2 నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా ఆర్జిత సేవలను టీటీడీ రద్దు చేసిందని ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి తెలిపారు.

అప్పలాయగుంటలో..

అప్పలాయగుంటలోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి రోజు వేకువ జామున 3 నుంచి 4 గంటల వరకు తిరుప్పావైతో స్వామివారిని మేల్కొలిపి ధనుర్మాస కైంకర్యాలు నిర్వహిస్తారు. ఉదయం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు తిరువీధి ఉత్సవం చేపడతారు. 3న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 7 నుంచి 8 గంటల వరకు స్నపన తిరుమంజనం, చక్రస్నానం నిర్వహించనున్నారు.

శరవేగంగా నీటి పథకం నిర్మాణ పనులు



దొరవారిసత్రం: ఏకొల్లు పంచాయతీ పరిధిలోని కుప్పారెడ్డిపాళెం గ్రామం, ఎస్టీ కాలనీల్లో శాశ్వత తాగు నీటి పరిష్కారానికి స్థానిక 2022–23 ఏడాదిగాను జలజీవన్ మిషన్ పథకం కింద రూ.17లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో నెల రోజుల నుంచి నీటి పథకం పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇప్పటికే నీటి పథకానికి అవసరమైన బోరు పాయింట్, విద్యుత్ మోటారు ఏర్పాటుతో పాటు వీధుల్లో పైప్‌లైన్ పనులు పూర్తి చేశారు. ప్రస్తుతం కుప్పారెడ్డిపాళెం ఎస్టీ కాలనీలో ఓవర్ హెడ్ ట్యాంకు పనులు చకచకా సాగుతున్నాయి. ఈపథకం పనులు పూర్తయితే కుప్పారెడ్డిపాళెంలో ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం ఏర్పడుతుందని స్థానికులు తెలిపారు.

అమ్మవారి ఆలయంలో వైకంఠ ఏకాదశి

తిరుచానూరు: పద్మావతి అమ్మవారి ఆలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉదయం 8.30 నుంచి 10 గంటల వరకు శ్రీకృష్ణ ముఖ మండపంలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం చేపడతారు. 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అమ్మవారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షిస్తారు. ఆలయంలో కల్యాణోత్సవం, బ్రేక్ దర్శనం, అష్టదళ పాద పద్మారాధన సేవలను టీటీడీ రద్దు చేసింది. మంగళవారం ద్వాదశి రోజున ఉదయం 7 నుంచి 9 గంటలకు శ్రీసుదర్శన చక్రత్తాళ్వార్‌కు తిరుమంజనం, చక్రస్నానం చేస్తారు.

కొత్త సంవత్సర వేడుకలకు సర్వం సిద్ధం

వెంకటగిరి: వెంకటగిరిలో శనివారం నూతన సంవత్సర సందడి నెలకొంది. నూతన సంవత్సరాన్ని సంతోషంగా జరుపుకునేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారు. పట్టణంలో బేకరీలు, పండ్ల దుకాణాలు, పూలదుకాణాలలో కొనుగోలుదారుల సందడి నెలకొంది. బేకరీల్లో కొత్త కొత్త డిజైన్‌లలో కేక్‌లను తయారుచేసి ఉంచారు. రాజకీయ నాయకులకు, ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపేందుకు పూలబొకేలు, పూలదండలు ఆర్డర్‌లు ఇస్తూ ఆయా దుకాణాల్లో సందడి నెలకొంది. పట్టణంలోని గ్రామ శక్తి పోలేరమ్మ ఆలయం, ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం, శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయాలకు నిర్వహించిన విద్యుద్దీపాలంకరణ విశేషంగా ఆకట్టుకుంటోంది.



విద్యుద్దీపాలంకరణలో ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం

ఈ క్రాప్ నమోదు చేసుకోండి



చిట్టేడులో వరి పంటను పరిశీలిస్తున్న డీఏఓ

కోట: రబీలో పంటసాగు చేస్తున్న రైతులంతా ఈక్రాప్ నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ప్రసాద్‌రావు సూచించారు. చిట్టేడు ఆర్బీకే కేంద్రాన్ని శనివారం డీఏఓ పరిశీలించారు. ఆర్బీకే పనితీరు, ఈక్రాప్ నమోదుపై అధికారులతో చర్చించారు. ఏడీఏ ధనుంజయరెడ్డి, సుచేంద్రప్రసాద్, ఏఓ నిరంజన్‌కుమార్ పాల్గొన్నారు.

చిల్లకూరు: వరి సాగు చేస్తున్న రైతులు తప్పనిసరిగా ఈక్రాప్ నమోదు చేసుకోవాలని ఏడీఏ పీపీ ధనుంజయరెడ్డి సూచించారు. నెలబల్లిరెట్టపల్లి ఆర్బీకే పరిధిలోని గ్రామాల్లో శనివారం రైతులు సాగులో ఉన్న వరిని పరిశీలించి ఈ క్రాప్ నమోదును తనిఖీ చేశారు. చిల్లకూరు ఏఓ గూడూరు భవాని, వ్యవసాయ సహాయకులు మనోహర్ పాల్గొన్నారు.



ఈక్రాప్ నమోదులో ఏడీఏ